
# గృహమే స్వర్గసీమగా...

కె.వి. నాగేశ్వరరావు



సాయంకాలం ఏడు గంటలైంది.

మసక మసకగా చీకటి తెరలు ముంచుకొస్తున్నాయి.

ఆ ఊరు చెరువు దగ్గర క్రొత్తగా వెలసిన ఓ ముచ్చటైన చిన్న మేడ. దాని చుట్టూ ప్రహరీ. లోపల వివిధ రకాల పూల మొక్కలు, మొగ్గలు, అర విరిసిన పూలు, పూర్తిగా వికసించిన పూలు, రేకులు రాలిపోతున్న పూలు పరిమళం వెదజల్లుతూ చెరువుమీద నుంచి వీచే గాలిని సువాసన చేస్తున్నాయి.

వెన్నెల కెరటాలు ఆకాశం నిండా పరచుకుంటున్నాయి.

ఆ సమయంలో...

ఓ అరడజను మంది మహిళా మండలి ముద్దు గుమ్మలు మైన్ గేటు తెరచుకుని పోర్టికోలోకి అడుగు పెట్టారు. ముఖద్వారపు గోడకు జీవం వుట్టిపడేలా ఆయిల్ పెయింటింగ్ చేసిన పెద్ద సాయిబాబా పటం అలంకరించబడివుంది. మైన్ డోర్ మూసివుంది.

"ఎవరండీ! ఈ యింట్లో...!" అంటూ కాలింగ్ బెల్ స్విచ్ నొక్కిందొక మహిళ.

మరుక్షణం మైన్ డోర్ తెరుచుకుంది.

జాజులూ, సంపెంగలూ, మల్లెలూ, మొగలి రేకులూ కలగలసిన మత్తయిన వింత పరిమళం గదంతా వ్యాపిస్తుంటే, పోగుపోసిన పరువాల రాశిలావున్న ఓ అపురూప సౌందర్య ప్రౌఢ పోర్టికోలోకి అడుగిడింది సుతారంగా!

"నమస్కారమండీ!..." అంది వినమ్రంగా రెండు చేతులూ జోడించి.

విరజాజి మొగ్గల వాసన మత్తు కల్గిస్తుంటే వీణ మీటినట్లుగా వుందామె స్వరం.

అందరివైపు చూస్తున్న ఆమెకు ఎవరూ ప్రతి నమస్కారం చెయ్యకుండానే, చిత్రంగా ఆమెనే చూస్తూ నివ్వెరపోయారు.

తెప్పరిల్లి చూసేసరికి–

"రండి! కూర్చోండి...!" అని రాయంచలా లోనికి నడుస్తుంటే ఆమెను ఎవరూ అనుసరించలేదు. ఒళ్ళు విరుచుకున్న పువ్వులాంటి యౌవ్వనం ఆమెది.

తన్మయావస్థలో ఆమెనే చూస్తున్న వాళ్ళ మనస్సుల్లో ఎంతో అసూయ చోటు చేసుకుంది.

ఎవరూ తనకు నమస్కరించడం లేదని గమనించిన ఆమె వెనక్కి మళ్ళి – "నా పేరు మేఘమాల!" అంటూ అందరివైపు చిర్నవ్వుతో చూసింది.

కలకూజితంలా తియ్యటి గొంతు.

"మాకు నీ పేరూ తెలుసు! నీవు చేసే పనీ తెలుసు!" అంది వెటకారంగా మహిళా మండలి అధ్యక్షురాలు.

అది విన్న మేఘమాల ముసిముసిగా నవ్వింది మత్తెక్కిన కళ్ళతో. "ఇదిగో మాలా, నీవు వెంటనే ఈ వూరు వదలి వెళ్ళిపోవాలి!" కార్యదర్శిగారి అల్టిమేటం!

అనుకోని సంఘటనకు నిర్ఘాంతపోయిందామె!

"నీవల్ల మా వూరి మగాళ్ళు చెడిపోతున్నారు!"

ఈసారి పగలబడి నవ్వింది మేఘమాల.

"నా వల్లే ఈ వూరి మగాళ్ళు చెడిపోతున్నారా?" ఆశ్చర్యంగా అంది మేఘమాల.

"అవును!" అన్నారందరూ ముక్త కంఠంతో.

సరిగ్గా అదేక్షణంలో...

ఆ యింటి సందు తలుపు చప్పుడైంది.

"అదిగో..." ఇపుడెవరో వచ్చినట్లుంది...!" అంది ఓ మహిళా మండలి ముద్దుగుమ్మ.

"ఎవరొస్తే మీకేం!... ఇక్కడ నుంచి వెళ్ళండి మర్యాదగా!"

కర్కశంగా వున్నాయి ఆమె పల్కులు.

ఎర్రగా కందిపోయాయి ఆమె నున్నటి బుగ్గలు.

ఓసారి ఉలిక్కి పడ్డారందరూ!

ఆ షాక్ నుండి వాళ్ళు తేరుకునేలోగా, లోనికెళ్ళి తలుపుల్ని మూసిందామె.

* * *

"ఎంతసేపు నీకోసం వెయిట్ చెయ్యాలి డియర్!" ఓ మగ గొంతు.

"స్నానం చేస్తున్నానండీ!"... అంటూ అతని చేతిని చొరవగా అందుకుని –"నైస్ టు మీట్ యూ!" అంది మేఘమాల చిన్నగా అతని చేతిని షేక్ చేస్తూ.

సుతి మెత్తని ఆమె చేతి స్పర్శకు 'జివ్వు' మంది అతని మేను.

తన్మయావస్థలోవున్న అతని బుగ్గల్ని తమకంగా ముద్దాడిందామె మెత్తని ఫోమ్ బెడ్ దగ్గరికి దారి తీస్తూ.

ఆనందంతో అతని హృదయం పులకించగా, ఆమెననుసరించాడు.

"డియర్!... నిన్నిలా చూస్తోంటే...!"

"మీ ఆవిడ గుర్తుకొస్తోందా?..." కొంటెగా అందామె.

"ప్చ్!"... అదో జడపదార్థం! ఈ మధుర క్షణాలలో దాని ప్రసక్తి దేనికి?" అంటూ పెదవి విరిచాడతను.

"సారీ! డియర్...!" వెన్నెల తాగినట్లు మత్తెక్కిన కళ్ళతో అంది మాల.

ఆమె తన అంగాంగాలను తాకుతున్న తీరు అతడ్ని కోరికలతో రగిల్చేస్తోంది.

"ఐ లైక్ యూ! మాలా!... ఐ లైక్ యూ! సోమచ్...!" ఆమె నున్నటి భుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరగా లాక్కుంటూ అన్నాడు.

## 'నర్తనశాల'లో గ్రేసీసింగ్

బాలకృష్ణ నటిస్తున్న 'నర్తనశాల' సినిమాలో ద్రౌపదిగా గ్రేసీ సింగ్ నటిస్తోంది. చాలామంది తారలను పరిశీలించి చివరకు గ్రేసీసింగ్‌ను ఎంపిక చేసినట్లు ఆ చిత్ర యూనిట్ చెబుతోంది. ముందు ఐశ్వర్యారాయ్, సోనాలీబింద్రే, మాధురీదీక్షిత్..ఇలా పలు పేర్లు వినవచ్చినా చివరకు సౌందర్యని తీసుకోవడం జరిగింది. అయితే ప్రమాదవశాత్తూ ఆమె మృతి చెందడంతో ఆమె స్థానంలో గ్రేసీసింగ్‌ను తీసుకున్నారు.



అతని నాసికాపుటాలకి విరజాజుల వాసన మత్తుగా సోకుతుంటే, అతడ్ని మైకం ఆవరించింది.

బలమైన అయస్కాంతపు రాళ్ళను తాకిన ఇనుప మేకుల్లా అతడి చేతివ్రేళ్ళు అతుక్కుపోయాయి ఆమె నడుంచుట్టూ!

ఆనందం చేజిక్కే క్షణం.

అంతే!

స్వర్గారోహణపర్వంలో వెన్నెల మెట్లెక్కడానికి సిద్ధమైనాడు.

తపించిపోతున్న దేహాలు కాంక్షతో హత్తుకుపోయాయి గాఢంగా.

* * *

ఓ అయిదు నిముషాలు గడిచాయి.

మేఘమాల మైన్ డోర్ తెరచుకుని పోర్టికోలోకి వచ్చింది. మహిళామండలి సభ్యురాళ్ళు అక్కడే వున్నారు.

"మీరింకా యిక్కడే వున్నారా? వెళ్ళిపోయారనుకున్నాను" చెదిరిన ముంగురులను వయ్యారంగా సవరించుకుంటూ అంది మేఘమాల.

"మేం! వెళ్ళిపోయామనుకునేగా? నీవింత నీచానికి దిగజారడం."

"నా వృత్తే అది!..."

"ఛీ,ఛీ!! ఈ మాట చెప్పడానికి సిగ్గేయడం లేదా నీకు?"

"అమ్మాయిలూ! మీరు మీ భర్తలకివ్వాల్సిన శృంగార జీవితాన్ని అందివ్వరు కాబట్టే అది దొరికే చోటు వెతుక్కుంటూ వస్తున్నారు వాళ్ళు. అందులో వాళ్ళ తప్పేముంది పాపం? ఏదో సంసారం చెయ్యాలిగా అన్నట్టుగా చీకట్లో ఓ నిముషం కళ్ళు మూసుకుని మొక్కుబడిగా మీ భర్తల ప్రక్కన పడుకుంటారే తప్ప, వాళ్ళతో స్వేచ్ఛగా మెలగరు మీరు. మీకు ఓ ముద్దివ్వాలంటే భయం! కౌగలించుకోవాలంటే సిగ్గు! గుడికి పెళ్ళికి పేరంటాలకు వెళ్లేటప్పుడు మాత్రం పట్టుచీరలు సింగారించుకుని, విరజాజులు తలలో తురుముకుని అలంకరించుకుంటారే తప్ప మీ భర్తలతో సరసమాడరు మీరు. మిమ్మల్ని చూస్తే నాకే జాలేస్తోంది." అంటూ గభాల్న తలుపుల్ని మూసింది మేఘమాల.

చిరుచెమటలు పట్టిన ముఖాల్ని చీర కొంగులతో అద్దుకుంటూ మౌనంగా నిష్క్రమించారు మహిళా మండలి మగువలు.

* * *

మరుసటి రోజు సాయంత్రం మల్లెపూల పందిరి క్రింద ఈజీ ఛైర్‌లో రిలాక్సయి పత్రిక తిరగేస్తోంది మేఘమాల!

"ఈ రోజు మార్కెట్లో విరజాజులే దొరకలేదమ్మగారూ! అప్పుడే అయిపోయినాయంట!" అంది బజారునుంచి వచ్చిన పనిపిల్ల.

ముసిముసిగా నవ్వుకుంది మేఘమాల. నింగినుంచి తొంగిచూడబోతున్న జాబిల్లిని చూస్తూ. *

